నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం మే 23 2025
suryachitramagazine@gmail.com





# ఒప్పుకున్నారా.. బెదిరించారా..?

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 23 2025




సినిమా ఇండస్ట్రీలో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు సరికొత్త గేమ్?కు తెర లేపారు. ముందుగా సమావేశమై థియోటర్లు బంద్? చేస్తామంటూ హెచ్చరికలు ఇచ్చారు. ఆ తర్వాత మళ్లీ సమావేశమై అదేం లేదు.. థియోటర్ల బంద్? విరమించుకుంటున్నామని, తాత్కాలికంగా వాయిదా వేస్తామంటూ ప్రకటించారు. అయితే, వచ్చేనెల నుంచి పెద్ద సినిమాలు ఉండటంతో నిర్మాతలు దిగిరాక తప్పడం లేదనే చర్చ నడుస్తున్నది. వచ్చేనెలలో పవన్ కళ్యాణ్? నటిస్తున్న హరిహర వీరమల్లు సినిమా విడుదల ఉండటంతో.. ఆయన రంగంలోకి దిగి నిర్మాతలు, ప్రొడ్యూసర్లు, ఎగ్జిబిటర్లకు ఒక రకమైన హెచ్చరికలు జారీ చేశారనే టాక్? నడుస్తున్నది. ఈ నేపథ్యంలోనే థియోటర్ల బంద్? ప్రకటనను వెనక్కి తీసుకున్నట్లు సినీ ఇండస్ట్రీలో చర్చించుకుంటున్నారు. అయితే, గతంలో కూడా ఇదే తరహా గేమ్? నడిపించారు ప్రొడ్యూసర్లు. ఇప్పుడు కూడా అదే కథ ముందేసుకున్నారు.

# ఒప్పుకున్నారా.. బెదిరించారా..??

## వెనక ఉన్నదెవరు..?,, సురేష్?? బాబుకు ఎందుకు కోపమొచ్చింది..?

ఈ నెల 18న తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో సమావేశమైన తెలంగాణ, ఆంధ్రా ఎగ్జిబిటర్లు హాజరైన నిర్మాతలు దిల్‌రాజు, సురేష్ బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్లు ప్రస్తుత విధానాన్ని తప్పుబట్టారు. అద్దె ప్రాతిపదికన సినిమాలను ప్రదర్శించలేమని తేల్చిచెప్పిన ఎగ్జిబిటర్లు, పర్సంటేజీ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగైతేనే సినిమా థియేటర్ల మనుగడ కొనసాగుతుందని తెలిపారు. అందుకు సంబంధించి నిర్మాతలకు లేఖ రాయాలని ఎగ్జిబిటర్లు తీర్మానించారు.

### సురేష్? బాబుకు ఎందుకు కోపమొచ్చింది

గత వారం పది రోజులుగా టాలీవుడ్ లో హల్ చల్ చేస్తున్న థియేటర్ల సమస్య జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలి అనేదే. ప్రస్తుతం ఇది వాయిదా పడింది. ఈ నెల18న ఎగ్జిబిటర్ల సమావేశంలో నుంచి మొదలైన ఈ వ్యవహారం.. బుధవారం డిస్ట్రిబ్యూటర్ల సమావేశం వరకు అంతా గేమ్?గా సాగింది. ఈ సమావేశంలో వాడి వేడిగా చర్చలు జరిగాయి. అయితే, ఈ సమావేశం జరిగిన కొద్ది గంటలకే మళ్లీ నిర్మాతల మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎగ్జిబిషన్ వ్యాపారం చేస్తున్న బడా నిర్మాతలు కూడా పాల్గొన్నారు. దాంతో ఇటు అటు గట్టి వాదనలే జరిగాయని తెలుస్తోంది. మూడేళ్లకు ఎనభై థియటర్ల మీద జస్ట్ నాలుగు కోట్లు మాత్రమే లాభం వస్తే ఇక వ్యాపారం ఎందుకని టాలీవుడ్ లోని అన్ని వ్యాపారాల్లో కీలకంగా వుండే సురేష్ బాబు అన్నట్లు తెలుస్తోంది. బయ్యర్లు చిన్న చిన్న ఊళ్లలో కూడా ఒకే సినిమాను రెండు మూడు థియేటర్లలో విడుదల చేస్తూ వుంటే కలెక్షన్లు స్లిట్ అయిపోవా అని నిర్మాత స్రవంతి రవికిషోర్ ప్రశ్నించారని తెలుస్తోంది. తమ ఎగ్జిబిటర్లు, బయ్యర్లు తమకు వున్నారని, ఎంత వ్యాపారం జరిగితే అంతే జరుగుతుందని, అలాగే ముందుకు వెళ్తామని నిర్మాత నాగవంశీ తెగేసి చెప్పారు. ఈ నేపథ్యంలోనే వాడి వేడి చర్చల తరువాత దగ్గుబాటి సురేష్ బాబు కాస్త ఆగ్రహంగా, దగ్గరలో వున్న తలుపును కాలితో తన్ని వెళ్లిపోయినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. తరువాత అందరూ కలిసి, బంద్ అనేది సరికాదని, ఎగ్జిబిటర్ల సమస్యలను సానుకూలంగా చర్చించి, వారికి అనుకూలమైన నిర్ణయం తీసుకోవాల్సి వుందని, దానికి సమయం అవసరం అని, అందువల్ల బంద్ దిశగా కాకుండా, చర్చలు సాగిస్తూ, సమస్యలకు పరిష్కారం కనుగొనే దిశగా ముందుకు వెళ్దామని నిర్మాతలు అంతా కలిసి తీర్మానించారు.



### అది తప్పు

తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో ఉదయం నుంచి నిర్మాతలు, పంపిణీదారులతో జరిగిన వేర్వేరు సమావేశాల్లో సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మేరకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. థియేటర్లను నడుపుతూనే ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకోవాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయపడినట్లు తెలిసింది. ఉదయం 11 గంటలకు తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రతినిధులు తెలుగు రాష్ట్రాల డిస్ట్రిబ్యూటర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి సుమారు 40 మంది డిస్ట్రిబ్యూటర్లు హాజరైనట్లు సమాచారం. అనంతరం, సాయంత్రం 4 గంటలకు తెలుగు నిర్మాతలతో ఛాంబర్ పెద్దలు చర్చలు జరిపారు. ఈ రెండు సమావేశాల్లోనూ థియేటర్ల మూసివేత ప్రతిపాదనపై వాడివేడిగా చర్చ జరిగాయి. గతంలో క్యూబ్ సమస్యలపై కొన్ని రోజుల పాటు థియేటర్లు మూసివేయడం, అలాగే నటీనటుల పారితోషికాల విషయంలో కొన్ని రోజుల పాటు షూటింగులు నిలిపివేయడం వంటివి జరిగా యని, అయితే ఆ రెండు సందర్భాల్లోనూ ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు రాలేదని పలువురు సభ్యులు గుర్తుచేశారు. ఈ అనుభవాల దృష్ట్యా, ఈసారి థియేటర్లు మూతపడకుండా, సినిమాలు ప్రదర్శిస్తూనే సమస్యలకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనాలని వారు సూచించారు. ప్రస్తుతం పైరసీ, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు, ఓటీటీ వేదికల ప్రభావంతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం గణనీయంగా తగ్గిపోయిందని డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు మే 30 నుంచి పలు సినిమాలు వరుసగా విడుదల కానున్నాయని, ఇలాంటి కీలక సమయంలో థియేటర్లు మూసివేస్తే పరిశ్రమకు మరింత నష్టం వాటిల్లుతుందని వారు పేర్కొన్నారు. కాబట్టి, థియేటర్ల మూసివేత కార్యక్రమాన్ని పునరాలోచించుకుని, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి సహకరించే విధంగా తోడ్పడాలని ఎగ్జిబిటర్లకు వారు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.

### రంగంలోకి సినీ పెద్దలు

ఓటీటీల ప్రభావం మొదలైన దగ్గరి నుంచి దేశంలో థియేటర్ల వ్యవస్థ క్రమ క్రమంగా కుదేలవుతూ వస్తోంది. ప్రేక్షకులు థియేటర్లకు రావడానికి ఆసక్తి చూపించకపోవడం, స్టార్? హీరోలు రెండేళ్లకో సినిమా చేయడం, థియేటర్ టికెట్ రేట్లు సామాన్యుడికి అందని స్థాయికి పెరిగిపోవడంతో దేశంలో థియేటర్ల వ్యవస్థ ప్రశ్నార్థకంలో పడిపోయింది. మల్టీప్లెక్స్ థియేటర్లలో ఫుడ్ విషయంలోనూ బాదుడు మరీ ఎక్కువ కావడం కూడా మరో కారణం. దీంతో ప్రేక్షకుల మునుపటిలా థియేటర్లకు రావాలంటే భయపడుతున్నారు. ఈ కారణంగా థియేటర్ల నిర్వహణ కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలోనే రెంట్ సిస్టంను పక్కన పెట్టి లాభాల్లో వాటాని కోరుతూ ఆంధ్ర- తెలంగాణ ఎగ్జిబిటర్లు ఆందోళనకు సిద్ధమయ్యారు. అయితే, ఎగ్జిబిటర్ల సమస్యలపై ప్రధానంగా చర్చించారు. ఈ మీటింగ్‌లో ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నట్టే ఫస్ట్ వీక్ లాభాల్లో వాటాని కేటాయించాలా లేదా ఎప్పుడు ఇవ్వాలనేది చర్చ మొదలైనప్పటికీ.. అది ముందుకు సాగలేదు. మరోవైపు, కొన్ని కీలకంగా అనుకుంటున్న థగ్ లైఫ్, హరి హర వీరమల్లు, కుబేర, కన్నప్ప వంటి సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. ఈ నేపథ్యంలో థియేటర్ల బంద్ అంత ఈజీ కాదు అని ముందే ఊహించారు. దానికి అనుకున్నట్టే కొంతమంది సినీ పెద్దలు రంగంలోకి దిగారు. గత కొంత కాలంగా వాయిదా పడుతూ వస్తున్న 'హరి హర వీరమల్లు' ఇదే నెలలో రిలీజ్ అవుతోంది. ఇది పవన్‌కు, ఏ.ఎం.రత్నంకు అత్యంత కీలకం. జూన్ 12న విడుదల కానున్న ఈ మూవీని భారీగా రిలీజ్ చేయాలని ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. పవన్ నటించిన తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్ మేకర్స్‌కి, పవన్‌కు అత్యంత

3వ పేజీలో...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 23 2025






ఓటీటీల ప్రభావం మొదలైన దగ్గరి నుంచి దేశంలో థియేటర్ల వ్యవస్థ క్రమ క్రమంగా కుదేలవుతూ వస్తోంది. ప్రేక్షకులు థియేటర్లకు రావడానికి ఆసక్తి చూపించకపోవడం, స్టార్? హీరోలు రెండేళ్లకో సినిమా చేయడం, థియేటర్ టికెట్ రేట్లు సామాన్యుడికి అందని స్థాయికి పెరిగిపోవడంతో దేశంలో థియేటర్ల వ్యవస్థ ప్రశ్నార్థకంలో పడిపోయింది. మల్టీప్లెక్స్ థియేటర్లలో ఫుడ్ విషయంలోనూ బాదుడు మరీ ఎక్కువ కావడం కూడా మరో కారణం. దీంతో ప్రేక్షకుల మునుపటిలా థియేటర్లకు రావాలంటే భయపడుతున్నారు. ఈ కారణంగా థియేటర్ల నిర్వహణ కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలోనే రెంట్ సిస్టంను పక్కన పెట్టి లాభాల్లో వాటాని కోరుతూ ఆంధ్ర- తెలంగాణ ఎగ్జిబిటర్లు ఆందోళనకు సిద్ధమయ్యారు. అయితే, ఎగ్జిబిటర్ల సమస్యలపై ప్రధానంగా చర్చించారు. ఈ మీటింగ్‌లో ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నట్టే ఫస్ట్ వీక్ లాభాల్లో వాటాని కేటాయించాలా లేదా ఎప్పుడు ఇవ్వాలనేది చర్చ మొదలైనప్పటికీ.. అది ముందుకు సాగలేదు. మరోవైపు, కొన్ని కీలకంగా అనుకుంటున్న థగ్ లైఫ్, హరి హర వీరమల్లు, కుబేర, కన్నప్ప వంటి సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. ఈ నేపథ్యంలో థియేటర్ల బంద్ అంత ఈజీ కాదు అని ముందే ఊహించారు. దానికి అనుకున్నట్టే కొంతమంది సినీ పెద్దలు రంగంలోకి దిగారు. గత కొంత కాలంగా వాయిదా పడుతూ వస్తున్న 'హరి హర వీరమల్లు' ఇదే నెలలో రిలీజ్ అవుతోంది. ఇది పవన్‌కు, ఏ.ఎం.రత్నంకు అత్యంత కీలకం.

2వపేజీ తరువాయి...

కీలకంగా మారింది. ఆయన ప్రస్తుతం రాజకీయాల్లో కూడా కీలకంగా ఉన్నారు. ఈ సమయంలో ఎగ్జిబిర్లు థియేటర్లని మూసి వేయడం కుదరని తెలిపోయింది.

## పవన్ నుంచి సూచనలు..?

థియేటర్లు అద్దె ప్రాతిపదికన నడిపించడం కుదరదని.. పర్సెంటీజీ అయితేనే




నడిపిస్తామని తేల్చి చెప్పి.. థియోటర్ల బంద్? ప్రకటించారు. ఇదే ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. నిజానికి, ఎగ్జిబిటర్ల సమస్యలను నేరుగా తీర్చేందుకు ప్రొడ్యూసర్లు డిస్ట్రిబ్యూటర్లు రెడీగ లేరు. అలా ఉంటే ఎగ్జిబిటర్లు ఇంతటి నిర్ణయం తీసుకునే వారు కాదు. కానీ జూన్ లో పెద్ద సినిమాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన మోస్ట్ వెయిటెడ్ సినిమా హరిహర వీ ం ్ వ ు ల ు ్ల రాబోతుండటంతో.. పెద్దలు రంగప్రవేశం చేసినట్లు స్పష్టమవుతున్నది. ఏపీ ప్రభుత్వంలో ఉన్న పవన్ తన సినిమాకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అనుకోవడం తప్పేమీ కాదు.. అలాగనీ అబద్ధమూ కాదు. ఇప్పటికే వీరమల్లు వాయిదాలు పడుతూ ఫైనల్‌గా రిలీజ్ డేట్ ప్రకటించింది. కాబట్టి దాన్ని మరోసారి వాయిదా వేసే ప్రసక్తే లేదు. ఎగ్జిబిటర్లతో చర్చలు జరిపి థియేటర్లు బంద్ కాకుండా చూడాలని పవన్? నుంచి స్పష్టమైన ఆదేశాలు బయటకు వచ్చాయి. దీంతో ఫిల్మ్? కార్పొరేషన్? ఛైర్మన్? దిల్ రాజుతో పాటు బడా నిర్మాతలు పవన్? ఆదేశాలను కింది స్థాయికి చేర్చే పనిని భుజాలపై వేసుకున్నట్లు అర్థమవుతుంది. అంతేకాదు.. పర్సెంటేజీ కాకుండా లీజుకు ఇవ్వడం లాంటి వాటిపై కూడా కొన్ని ప్రతిపాదనలు పెట్టినట్లు కూడా తెలిసింది. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లలో ఎవరూ నష్టపోకుండా చూడాలని టాలీవుడ్ పెద్దలకు పవన్ కల్యాణ్ నుంచి సూచనలు వెళ్లాయి. పెద్ద సినిమాలు అన్నీ జూన్ లోనే ఉన్నాయి కాబట్టి థియేటర్లు బంద్ చేస్తే రెండు వర్గాలు భారీగా నష్టపోతారనే హెచ్చరికలు కూడా వచ్చాయి. అందుకే.. మొత్తానికి థియోటర్ల బంద్?వాయిదా పడింది.




## ఒప్పుకున్నారా.. బెదిరించారా..?

తెలుగు సినీ పరిశ్రమలో మొత్తం చర్చంతా ఇప్పుడు థియోటర్ల నుంచి ఎగ్జిబిటర్ల వైపు మళ్లింది. ముందుగా హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో దిల్ రాజు, సురేష్ బాబు వంటి ప్రముఖ నిర్మాతలతో పాటు 60 మంది ఎగ్జిబిటర్లు బంద్? నిర్ణయం తీసుకోవడం ఒక ఎత్తు అయితే.. వీరందరిపై ఎలాంటి ఆస్త్రం ప్రయోగించారనేది మరో వాదన. అద్దె ప్రాతిపదికన థియేటర్లను నడిపించలేమని.. పర్సెంటీజీ రూపంలో అయితేనే రన్ చేస్తామంటూ నిర్మాతలకు తేల్చిచెప్పిన ఎగ్జిబిటర్లు.. ఒక్కసారిగా తమకు తామే కిందకు దిగి వచ్చారు. అయితే జూన్ నెలలో భారీ చిత్రాలు విడుదల కానున్న నేపథ్యంలో సమస్యను వీలైనంత త్వరగా క్లియర్ చేయాలని నిర్మాతల మండలికి కూడా స్పష్టమైన హెచ్చరికలతో కూడా ఆదేశాలు వచ్చినట్లు అర్థమవుతుంది. ఈ క్రమంలోనే బుధవారం ప్రొడ్యూసర్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎగ్జిబిటర్ల డిమాండ్లపై చర్చించి, రెండు వర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం ఉంటుందని ఆశపడ్డారు. కానీ, ఎగ్జిబిటర్ల డిమాండ్? ఎక్కడ ఉందో అక్కడే బ్రేక్? పడింది. ఈ నేపథ్యంలోనే ఎగ్జిబిటర్ల డిమాండ్లకు ఒప్పుకుంటారా అనేది పక్కన పెడితే.. ఇలాంటి ప్రస్తావనే సరిగా రాకపోవడం, సమావేశాలు అయినా అసలు ఎగ్జిబిటర్ల వైపు ఎలాంటి హామీలు రాకపోవడం, అయినా ఎగ్జిబిటర్లు ఒప్పుకోవడం అనేది ఇప్పుడు హాట్? టాపిక్?. అంటే.. నిజంగానే వారికి వారుగానే ఒప్పుకున్నారా.. లేదంటే గతంలో మాదిరిగానే.. ఓ వర్గం నుంచి బెదిరింపులు వచ్చాయా.. అనేది నిర్మాతలు, ఎగ్జిబిటర్లకే తెలియాలి. అంతా సినీ మాయ.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 23 2025 4

# ఓటీటీ స్పెషల్?
# ఈ వారం ఏకంగా 44 సినిమాలు

ఈ వారం ప్రపంచ వ్యాప్తంగా ఓటీటీలో భారీగానే కంటెంట్ డిజిటల్ స్ట్రీమింగ్‌కు రానుంది. స్ట్రెయిట్ తెలుగు చిత్రాలు ఒకటి రెండు కంటే ఎక్కువ స్ట్రీమింగ్ రాకున్నా.. విదేశీ కంటెంట్ అధికంగా ఓటీటీకి రానుంది. గత వారం తెలుగులో స్ట్రీమింగ్‌కి వచ్చిన సుమంత్ అనగనగా ఓటీటీని దున్నేస్తుం దగా కేవలం వారం రోజుల్లోనే 100 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి కొత్త రికార్డులు నెలకొల్పింది. ఆ తర్వాత సుందర్, వడివేలు గ్యాంగర్స్ ఓ మోస్తరు వ్యూస్ దక్కించుకుంటుంది. ఇక ఈ వారం పెండ్యులం అనే థ్రిల్లర్ ఈటీవీలోకి వస్తుండగా హాట్‌స్టార్‌లో హర్ట్‌బీట్ సీజన్2, మైకీ17 అనే ఆంగ్ల చిత్రంతో పాటు మరిన్ని ఇతర భాషా చిత్రాలు, సిరీస్‌లు ఓటీటీలో సం దడి చేయనున్నాయి. కాగా కొన్ని తెలుగు సినిమాలు ఎలాంటి ప్రకటన లేకుండానే ఓటీటీకి సడెన్‌గా వచ్చేసి సర్‌ప్రైజ్ చేస్తు న్నాయి. ఈకోవలో ఈ వారం కూడా ఓ మూడు, నాలుగు సినిమాలు అలానే రానున్నాయి.

ప్రతీ వారం మాదిరిగానే ఈ వారం కూడా పలు కొత్త మూవీస్ థియేటర్స్, ఓటీటీల్లో సందడి చేసేందుకు సిద్ధమయ్యాయి. హిస్టారికల్ కోర్ట్ రూమ్ డ్రామా నుంచి రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ వరకూ పలు చిత్రాలు ప్రేక్షకులని అలరించేం దుకు సిద్ధమయ్యాయి. కేసరి చాప్టర్ 2, 'వైభవం', 'ఏస్' వంటి చిత్రాలు థియేటర్‌లో సందడి చేయడానికి రెడీగా ఉన్నాయి. ఈ వారం థియేటర్లలో కొన్ని ఆసక్తికర చిత్రాలు విడుదల కానుండగా వాటి మధ్య పోటీ కూడా గట్టిగానే ఉంటుంది. అక్షయ్‌కుమార్, విజయ్ సేతుపతి, రాజ్ కుమార్‌రావు లాంటి క్రేజీ హీరోలు నటించిన చిత్రాలు చూసేందుకు తెలుగు ప్రేక్ష కులు సైతం ఆసక్తిగానే ఉన్నారు. ఆర్ముగ కుమార్ దర్శక త్వంలో రూపొందిన ఏస్ చిత్రంలో విలక్షణ నటుడు విజయ్ సేతుపతి, యంగ్ హీరోయిన్ రుక్మిణి నటించగా, మే 23న ఈ చిత్రం తెలుగు తమిళ భాషల్లో రిలీజ్‌కి రెడీ అవుతోంది. అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన కేసరి చాప్టర్ 2 చిత్రం ఆల్రెడీ హిందీలో విడుదలై ప్రశంసలు దక్కించుకుంది. మే 23న సురేష్ ప్రొడక్షన్ సంస్థ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. రాజ్‌కుమార్‌రావు, వామిక గబ్బి జంటగా నటిం చిన భూల్ చుక్ మాఫ్ చిత్రం మే 23న థియేటర్స్‌లో సందడి చేయనుంది.

### 44 సినిమాలు

ఓటీటీలోకి ఈ వారం ఏకంగా 44 సినిమాలు స్ట్రీమింగ్ కానున్నాయి. వీటిలో చూసేందుకు చాలా స్పెషల్‌గా 16 సినిమాలు ఉంటే తెలుగు భాషలో కేవలం 8 మాత్రమే ఓటీటీ రిలీజ్ కానున్నాయి. వాటిలో ఎక్కువగా హారర్, మిస్టరీ థ్రిల్లర్ సినిమాలు ఉన్నాయి. వీటిలో అర్జున్ సన్నాఫ్ వైజయంతి, హంట్, పెండులమ్, నాతి చరామి, హార్ట్ బీట్ సీజన్ 2, నైట్ స్విమ్, రీటా, సుమో, ఇన్‌హెరిటెన్స్, ది వైల్డ్ రోబోట్, ఫియర్ స్ట్రీట్ ప్రామ్ క్వీన్, సైరన్స్, అభిలాషం, డ్రాప్, ఫౌంటెన్ ఆఫ్ యూత్, ఏ మైన్‌క్రాఫ్ట్ మూవీ సినిమాలు స్పెషల్‌గా ఉన్నాయి.

### స్పెషల్-ఇంట్రెస్టింగ్

ఈ వారం ఓటీటీ రిలీజ్ కానున్న 44లో చూసేందుకు చాలా స్పెషల్‌గా 16 మాత్రమే ఉన్నాయి. వీటిలో కూడా తెలుగు భాషలో కేవలం 8 మాత్రమే ఇంట్రెస్టింగ్‌గా ఓటీటీ స్ట్రీమింగ్ కానున్నాయి. ఇక వీటన్నింటిలో 3 హారర్ సినిమాలు ఉంటే, ఎక్కువగా థ్రిల్లర్ మూవీస్ ఉన్నాయి.

### నెట్ ఫ్లిక్స్ ఓటీటీ

నైట్ స్విమ్ (ఇంగ్లీష్ హారర్ ఫాంటసీ చిత్రం)- మే 19
సారా సిల్వర్ మన్: పోస్ట్ మార్టమ్ (ఇంగ్లీష్ కామెడీ షో)- మే 20
రియల్ మెన్ (ఇంగ్లీష్ డాక్యుమెంటరీ సిరీస్)- మే 21
స్నీకీ లింక్స్ డేటింగ్ ఆఫ్టర్ డార్క్ (ఇంగ్లీష్ అడల్ట్ రియాలిటీ షో- మే 21
సైరన్స్ (ఇంగ్లీష్ దార్క్ కామెడీ వెబ్ సిరీస్)- మే 22
షి ద పీపుల్ (ఇంగ్లీష్ నాన్‌ఫిక్షన్ స్టోరీ)- మే 22
ఫర్గెట్ యూ నాట్ (ఇంగ్లీష్ కామెడీ డ్రామా వెబ్ సిరీస్)- మే 23
ఫియర్ స్ట్రీట్ ప్రామ్ క్వీన్ (తెలుగు డబ్బింగ్ ఇంగ్లీష్ హారర్ థ్రిల్లర్ సినిమా)- మే 23
ఎయిర్ ఫోర్స్ ఎలైట్: థండర్ బర్డ్స్ (ఇంగ్లీష్ డాక్యుమెంటరీ మూవీ)- మే 23
బిగ్ మౌత్ సీజన్ 8 (ఇంగ్లీష్ అడల్ట్ కామెడీ యానిమేషన్ వెబ్ సిరీస్)- మే 23
ఆఫ్ ట్రాక్ 2 (స్వీడిష్ రొమాంటిక్ డ్రామా చిత్రం)- మే 23
అన్ టోల్డ్: ద ఫాల్ ఆఫ్ ఫవ్ర్ (ఇంగ్లీష్ స్పోర్ట్స్ డాక్యుమెంటరీ చిత్రం)- మే 23
అవర్ అన్‌రిటన్ సియోల్ (సౌత్ కొరియన్ రొమాంటిక్ వెబ్ సిరీస్)- మే 24
ద వైల్డ్ రోబోట్ (తెలుగు డబ్బింగ్ ఇంగ్లీష్ సైన్స్ ఫిక్షన్ ఫ్యామిలీ చిత్రం)- మే 24

### అమెజాన్ ప్రైమ్ ఓటీటీ

మోటార్‌హెడ్స్ (ఇంగ్లీష్ డ్రామా వెబ్ సిరీస్)- మే 20
అభిలాషం (మలయాళ రొమాంటిక్ డ్రామా చిత్రం)- మే 23

### జియో హాట్‌స్టార్ ఓటీటీ

ట్రూత్ ఆర్ ట్రబుల్ (హిందీ రియాలిటీ షో)- మే 19
టక్కీ ఇన్ ఇటలీ (ఇంగ్లీష్ ట్రావెల్ ఫుడ్ డాక్యుమెంటరీ సిరీస్)- మే 19
ల్యాండ్ మ్యాన్ (ఇంగ్లీష్ డ్రామా వెబ్ సిరీస్)- మే 21
హార్ట్ బీట్ సీజన్ 2 (తెలుగు మెడికల్ రొమాంటిక్ డ్రామా వెబ్ సిరీస్)- మే 22
ఫైండ్ ద ఫర్జీ (హిందీ ఆర్జే కరిష్మా గేమ్ షో)- మే 23
పీ వీ యాజ్ హిమ్‌సెల్ఫ్ (అమెరికన్ బయోగ్రాఫికల్ డాక్యుమెంటరీ వెబ్ సిరీస్)- మే 24

### ఈటీవీ విన్ ఓటీటీ

పెండులమ్ (తెలుగు డబ్బింగ్ మలయాళ మిస్టరీ థ్రిల్లర్ సినిమా)- మే 22
నాతిచరామి (తెలుగు ఫ్యామిలీ డ్రామా చిత్రం)- మే 25

### ఆహా ఓటీటీ

అ?ర్జున్ సన్నాఫ్ వైజయంతి (తెలుగు ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ)- మే 23

### బుక్ మై షో ఓటీటీ

ఏ మైన్‌క్రాఫ్ట్ మూవీ (తెలుగు డబ్బింగ్ ఇంగ్లీష్ అడ్వెంచర్ కామెడీ సినిమా)- మే 20
చెక్ మేట్స్ (స్పానిష్ కామెడీ మూవీ)- మే 20
కూప్ (ఇంగ్లీష్ సినిమా)- మే 20
డాగ్ మ్యాన్ (అమెరికన్ సూపర్ హీరో కామెడీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం)- మే 20
డ్రాప్ (ఇంగ్లీష్ మిస్టరీ థ్రిల్లర్ ఫిల్మ్)- మే 20
యూఫస్ (ఇంగ్లీష్ చిత్రం)- మే 20
ఎల్లిప్సిస్ (స్పానిష్ రొమాంటిక్ డ్రామా సినిమా)- మే 20
ఫెయిల్యూర్ (ఇంగ్లీష్ కామెడీ థ్రిల్రర్ చిత్రం)- మే 20
ఫిల్మ్‌లవర్స్ (ఫ్రెంచ్ డ్రామా చిత్రం)- మే 20
ఐ యామ్ నెవెంకా (స్పానిష్ బయోగ్రాఫికల్ డ్రామా మూవీ)- మే 20
జూలియట్ ఇన్ స్ప్రింగ్ (ఫ్రెంచ్ కామెడీ డ్రామా ఫిల్మ్)- మే 20
నార్బెర్ట్ (స్పానిష్ చిత్రం)- మే 20
ఒడిటీ (ఇంగ్లీష్ డాక్యుమెంటరీ సినిమా)- మే 20
రీటా (స్పానిష్ దార్క్ ఫాంటసీ హారర్ ఫిల్మ్)- మే 20
విష్ యూ వర్ హియర్ (అమెరికన్ రొమాంటిక్ డ్రామా చిత్రం)- మే 23
ఫౌంటెన్ ఆఫ్ యూత్ (అమెరికన్ హీస్ట్ అడ్వెంచర్ మిస్టరీ థ్రిల్లర్ సినిమా)- ఆపిల్ ప్లస్ టీవీ ఓటీటీ- మే 23
హంట్ (తెలుగు డబ్బింగ్ తమిళ హారర్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మూవీ)- మనోరమ మ్యాక్స్ ఓటీటీ- మే 23
సుమో (తమిళ స్పోర్ట్స్ కామెడీ చిత్రం)- టెంట్‌కొట్టా ఓటీటీ- మే 23
ఇన్‌హెరిటెన్స్ (అమెరికన్ థ్రిల్లర్ మిస్టరీ చిత్రం)- లయన్స్ గేట్ ప్లే ఓటీటీ- మే 23



రాకింగ్ స్టార్ యష్ గురించి ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. ఆయన అమ్మగారు శ్రీమతి పుష్ప అరుణ్‌కుమార్ ఇప్పుడు నిర్మాతగా మారారు. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ఆమె PA ప్రొడక్షన్స్ పేరుతో ఆమె చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. కన్నడ చిత్ర పరిశ్రమలో సుప్రసిద్ధ నటుడు డా.రాజ్‌కుమార్, ఆయన సతీమణి పార్వతమ్మ రాజ్‌కుమార్‌ల స్ఫూర్తితో కొత్త బ్యానర్‌ను స్థాపించి కొత్తవారికి అవకాశం ఇవ్వటానికి పుష్ప అరుణ్‌కుమార్ నిర్మాతగా మారారు. పుష్ప అరుణ్ కుమార్ నిర్మాతగా రూపొందించిన తొలి చిత్రం 'కొత్తలవాడి'. టాలెంటెడ్ యాక్టర్ పృథ్వీ అంబార్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమా ప్రామిసింగ్ ఫిల్మ్ మేకర్ సిరాజ్ రచన, దర్శకత్వంలో రూపొందుతోంది. గత నెలలో ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చి సినిమాపై అందరిలో ఆసక్తిని రేకెత్తించింది. 'కొత్తలవాడి' సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచుతూ మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే సినిమా పాత్రల్లోని ఇన్‌టెన్సిటినీ తెలియజేసేలా ఓ సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేశారు. మాస్ అండ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో టీజర్ ఆకట్టుకుంటోంది. సినిమాటోగ్రాఫర్ కార్తీక్ అందించిన సూపర్బ్ విజువల్స్, అభినందన్ కశ్యప్ కంపోజ్ చేసిన పవర్‌ఫుల్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నాయి. కథానాయకుడు పృథ్వీ అంబర్ రగ్డ్, ఎనర్జిటిక్ లుక్ ప్రేక్షకులను ఎంతో ప్రభావవంతంగా మెప్పిస్తోంది. 90 సెకన్ల పాటు ఉన్న ఈ టీజర్ సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచింది. రూటెడ్, పవర్‌ఫుల్ కథతో 'కొత్తలవాడి' సినిమాను మన ముందుకు డైరెక్టర్ సిరాజ్ తీసుకురాబోతున్నారనే విషయం అర్థమవుతుంది. కొత్తలవాడి అనేది కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలోని గుండ్లుపేట్ తాలూకులో ఉన్న ఒక గ్రామం పేరు,. అందుకనే ఇక్కడ చిత్రం ఎక్కువ భాగాన్ని చిత్రీకరించారు. సినిమా కథకు సంబంధించిన స్థానికత, దాని మూలాలకు నిజమైన రీతిలో ఉండేలా బృందం స్థానిక యాసను కూడా సంభాషణల్లో ఉపయోగించారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 23 2025







# బర్త్‌డే స్పెషల్

తమిళ సినీ నటుడు కార్తీ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సూర్య తమ్ముడుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి అన్నను మించిన హీరోగా ఎదిగాడు. తమిళ్ లో మాత్రమే కాదు.. తెలుగులోనూ ఊహించని స్థాయిలో అభిమానులను పోగుచేసుకున్నాడు. అయన తమిళంలో నటించగా తెలుగులోను భారీ స్థాయిలో అభిమానులను సంపాదించుకున్నాడు. ఇక అలాంటి అభిమానం సంపాదించుకున్న కార్తీక్ శివకుమార్ పుట్టినరోజు మే 25 ఈ సందర్భంగా ఆయన మూవీ అప్‌డేట్స్

క్రైమ్ థ్రిల్లర్‌గా వస్తున్న మూవీ హిట్. ఈ మూవీ ఇప్పటికే మూడు భాగాలుగా వచ్చింది. అయితే మూడో భాగంలో నాని నటించగా..రిలీజై మంచి టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఈ మూవీ నుంచి మరో అప్డేట్ వచ్చింది. హిట్ 4లో తమిళ స్టార్ హీరో కార్తి నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ త్వరలో అధికారికంగా ప్రకటించనుందట. ఇక ఈ మూవీకి శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. ప్రస్తుతం కార్తి సద్దార్2లో నటిస్తున్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర





డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన కాంబినేషన్‌లో రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్ పతాకం పై రూపేష్ నిర్మించిన 'షష్టిపూర్తి' చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ అన్నీ కూడా ప్రేక్షకుల్లో అంచనాల్ని పెంచేశాయి. 'మళ్లీ రావా', 'దేవదాస్', 'పరంపర' ప్రాజెక్ట్‌లతో తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న ఆకాంక్ష సింగ్ ఇప్పుడు 'షష్టి పూర్తి' అంటూ రాబోతోన్నారు. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా హీరోయిన్ ఆకాంక్ష సింగ్ మీడియాతో ముచ్చటించారు. ఆమె సినిమా గురించి చెప్పిన విశేషాలివే..

తెలుగులో నేను చాలా గ్యాప్ తరువాత వస్తున్నాను. కరోనా వల్ల నాకు చాలా గ్యాప్ వచ్చింది. హీరో నాని సోదరి దీప్తి గంటా తెరకెక్కించిన 'మీట్ క్యూట్' చిత్రాన్ని ముందుగా థియేటర్లో రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ చివరకు ఓటీటీలో వచ్చింది. ఇక ఇప్పుడు 'షష్టి పూర్తి' సినిమా థియేటర్లోకి రాబోతోంది. ఈ చిత్రం అద్భుతంగా ఉంటుంది. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉంటుంది. ఇళయరాజా సంగీతం అందరినీ మెప్పిస్తుంది.

'షష్టి పూర్తి' సినిమాలో జానకి అనే పాత్రలో కనిపిస్తాను. కథను వినేందుకు హైదరాబాద్‌కు వచ్చాను. కథ విన్న వెంటనే, నా పాత్ర గురించి తెలిసిన వెంటనే ఒప్పుకున్నాను. ఇప్పుడు ఇలాంటి కథలు అవసరం. ఓ గ్రామీణ అమ్మాయి పాత్రను పోషించాను. టెంపుల్ ట్రెజరర్‌గా కనిపిస్తాను. అచ్చమైన తెలుగమ్మాయిగా ఈ చిత్రంలో కనిపిస్తాను.

ఇంత వరకు నేను అచ్చమైన తెలుగమ్మాయిలా కనిపించే పాత్రను పోషించలేదు. లంగావోణిలు కట్టలేదు. రాజమండ్రిలో నెల రోజులకు పైగా షూటింగ్ చేశాను. గోదావరి ప్రాంతాల్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఎండల్లో అక్కడ ఎంతో కష్టపడి షూటింగ్ చేశాం. పడవల్లో ప్రయాణం చేశాం. అవన్నీ నాకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. గోదావరి అందాల్ని మరింత అందంగా చూపించారు.

'బెంచ్ లైఫ్'లో ఇది వరకు నేను రాజేంద్ర ప్రసాద్‌తో నటించాను. మళ్లీ ఈ చిత్రంలో నటించాను. ఆయనతో కలిసి పని చేయడం వల్ల ఎంతో నేర్చుకున్నాను. మేం ఇద్దరం ఎప్పుడు కలిసి నటించినా గ్లిజరిన్ వాడలేదు. సహజంగానే ఎమోషనల్ సీన్స్‌ను రక్తి కట్టించేవాళ్లం. 'షష్టి పూర్తి' కోసం పని చేస్తుంటే నాకు యాక్టింగ్ స్కూల్‌కు వెళ్లినట్టుగా అనిపించింది. ఈ చిత్రంతో ఎంతో నేర్చుకున్నాను.

'షష్టి పూర్తి' అనేది కేవలం షష్టి పూర్తి గురించే ఉండదు. అన్ని రకాల అంశాలు ఉంటాయి. ఇక ఇందులో నేను కేవలం రెగ్యులర్ హీరోయిన్ పాత్రలో కనిపించను. నా కారెక్టర్‌లో ఎన్నో షేడ్స్ ఉంటాయి. అవన్నీ నేను ఇప్పుడే చెప్పలేను. అవన్నీ మీరు సినిమాలోనే చూడాలి.

మా నిర్మాత రూపేష్ చాలా మంచి వ్యక్తి. సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉంది. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ ఈ చిత్రానికి న్యాయం చేశారు. అందరినీ ఒకతాటిపైకి తీసుకు వచ్చారు. ఇంత గొప్ప చిత్రాన్ని నిర్మించారు. మా దర్శకుడు పవన్‌కు ఓ క్లారిటీ, విజన్ ఉంది. కథ మీద ఆయనకు చాలా పట్టు ఉంది. ఆయనతో పని చేయడం ఎంతో ఆనందంగా ఉంది.

నన్ను ఓ మంచి నటిగానే జనాలు గుర్తు పెట్టుకోవాలని అనుకున్నాను. అందుకే తగ్గట్టుగానే మంచి పాత్రలను, మంచి కథల్ని ఎంచుకుంటూ వచ్చాను. 'షష్టి పూర్తి'తో నాకు ఇంకా చాలా మంచి పేరు వస్తుందని భావిస్తున్నాను. నాకు కథ, పాత్ర నచ్చితే ఓటీటీలో అయినా, వెబ్ సిరీస్‌లో అయినా సరే నటిస్తాను. మన పని మనం సక్రమంగా చేసుకుంటూ పోతే అవకాశాలు వాటంతటవే వెతుక్కుంటూ వస్తాయి. నాకు అన్ని రకాల పాత్రలను, జానర్లను టచ్ చేయాలని ఉంది. నాకు యాక్షన్ చిత్రాలంటే ఎక్కువగా ఇష్టం. ప్రస్తుతం ఓ యాక్షన్ మూవీని చేస్తున్నాను. అది చాలా బాగా వస్తోంది. తమిళంలో ఇంకో సినిమాను చూస్తాను. నాకు నాని చిత్రాలు అంటే చాలా ఇష్టం. రీసెంట్‌గా 'అమరన్' సినిమాను చూశాను.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 23 2025


**ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, పాన్ ఇండియా సూపర్ డైరెక్టర్ అట్లీ కాంబోలో ఓ సన్సేషనల్ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ కాంబో కోసం భారతదేశ సినీ ప్రేమికులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎదురుచూశారు. ఈ సన్సేషనల్ కాంబినేషన్ సినిమాను స్టార్ డైరెక్టర్ అట్లీ ఫస్ట్ తెలుగు సినిమా ఇది. ఇండియన్ సినిమా పరిశ్రమనలొ నూతన ఉత్తేజాన్ని నింపిన ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఇది.**

లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లుఅర్జున్, హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై చిత్రీకరించిన ఓ ప్రత్యేక వీడియో ద్వారా ఈ అనౌన్స్‌మెంట్‌ను చేసి అందరిని సంభ్రమశ్చర్యాలకు గురిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పటివరకు టైటిల్ ఖరారు కాని ఈ పాన్-ఇండియా చిత్రంతో, మూడు ముఖ్యమైన సృజనాత్మక శక్తులు ఏకమవుతున్నాయి: భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు అట్లీ (జవాన్, థెరి, బిగిల్, మెర్సల్ వంటి చిత్రాలతో ప్రఖ్యాతి

# అట్లీ.. బన్నీ.. పట్టాలెక్కిన ప్రాజెక్ట్

గాంచినవాడు) పుష్ప చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించి, ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు పురస్కారం పొందిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భారతదేశంలోని అగ్రగణ్య మీడియా సంస్థలలో ఒకటైన సన్ టీవీ నెట్‌వర్క్‌కు చెందిన సన్ పిక్చర్స్. కాగా గత కొన్ని రోజులుగదా ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఫుల్ స్వింగ్‌లో ఉంది. కాగా ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ వర్క్‌లో భాగంగా దర్శకుడు అట్లీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆయన హైదరాబాద్‌లో ఐకాన్‌స్టార్‌ను కలిసి ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ సంబంధించిన చర్చల్లో పాల్గొనబోతున్నారు. జూన్‌లో చిత్రీకరణ ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 23 2025 9

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా కనువిందు చేయనున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు'లో బాబీ డియోల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, రెండు గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి మూడవ గీతంగా 'అసుర హననం' విడుదలైంది. ఈ పాట ఆవిష్కరణ కార్యక్రమాన్ని చిత్ర బృందం ఘనంగా నిర్వహించింది.

దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులు, ప్రేక్షకుల కోసం తెలుగు, తమిళ, హిందీ వ్యాఖ్యాతలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. 'అసుర హననం' గీతం రోమాలు నిక్కబొడుచుకునేలా ఉంది. అసురులపై పోరాడుతున్న యోధుడి యొక్క వీరత్వాన్ని చాటిచెప్పేలా సంగీతం, సాహిత్యం ఉన్నాయి. శ్రోతలలో పోరాట స్ఫూర్తిని రగిల్చేలా కీరవాణి సంగీతం శక్తివంతంగా ఉంది. ఆ సంగీతానికి తగ్గట్టుగా గీత రచయిత రాంబాబు గోశాల.. తన పదునైన సాహిత్యంతో కట్టిపడేశారు. "భరతమాత నుదుటి రాత మార్చు ధీమసం" వంటి పంక్తులతో తన కలం బలం చూపించారు. గాయనీగాయకులు ఐరా ఉడుపి, కాల భైరవ, సాయిచరణ్ భాస్కరుని, లోకేశ్వర్ ఈదర, హైమత్ మహమ్మద్ తమ గాత్రంతో గీతాన్ని మరోస్థాయికి తీసుకెళ్ళారు.

'అసుర హననం' గీతావిష్కరణ కార్యక్రమంలో సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి మాట్లాడుతూ, "హరి హర వీరమల్లు సినిమాతో నా ప్రయాణం ఐదేళ్ల క్రితం రాధాకృష్ణ(క్రిష్)తో మొదలైంది, ఇప్పుడు జ్యోతికృష్ణతో పూర్తవుతుంది. నేను చాలామంది దర్శకులను చూశాను. కానీ, తక్కువమందిలో ఉండే అరుదైన క్వాలిటీ జ్యోతిలో ఉంది. వేగంగా నిర్ణయం తీసుకుంటాడు, ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటాడు. ఎడిటింగ్, గ్రాఫిక్స్, మ్యూజిక్ అన్ని పనులు ఒక్కడే చూసుకుంటూ నిద్రాహారాలు మాని ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాడు. ఇండస్ట్రీలో వివాద రహితుడిగా ఎ.ఎం. రత్నంకి పేరుంది. లిరిక్ రైటర్‌గా ఆయనకు నేను పెద్ద ఫ్యాన్ ని. ఈ సినిమా రూపంలో ఎ.ఎం. రత్నంకి మరో భారీ విజయం సొంతం అవుతుందని విశ్వసిస్తున్నాను. అలాగే నిర్మాత దయాకర్ గారంటే నాకెంతో గౌరవం. ఈ సినిమాలో ఆయన పాత్ర ఎంతో ఉంది. రాంబాబు లాంటి మంచి గీత రచయితను నాకు జ్యోతికృష్ణ పరిచయం చేశారు. నిధి అగర్వాల్ తన పాత్రను చక్కగా పోషించింది. పవన్ కళ్యాణ్‌ని మీరందరూ పవర్ స్టార్ అంటారు. నేను మూర్తీభవించిన ధర్మాగ్రహం అంటాను. ఆగ్రహం మనందరికీ వస్తుంది. కానీ సమాజం కోసం వచ్చేది ధర్మాగ్రహం. ఆయనకు మాత్రమే సరిపోయేలా 'హరి హర వీరమల్లు'ను తీర్చిదిద్దారు. జయాపజయాలతో సంబంధం లేకుండా దూసుకుపోయే కార్చిచ్చు పవన్ కళ్యాణ్. కార్చిచ్చు మీద ఎంత వాన పడినా అది ఆగదు. ఆయనతో మొదటిసారి చేస్తున్న సినిమా కాబట్టి ఎంతో శ్రద్ధతో చేశాను. జూన్ 12న విడుదలవుతున్న ఈ సినిమాని మీరు ఆదరిస్తారని ఆశిస్తున్నాను." అన్నారు. చిత్ర దర్శకుడు జ్యోతి కృష్ణ మాట్లాడుతూ, "పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయాలని ప్రతి దర్శకుడికి కల ఉంటుంది. అది ఒక అవార్డు గెలుచుకున్నట్టుగా ఉంటుంది. నాకు ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. మొదట ఈ ప్రాజెక్ట్ కి పెద్ద పునాది వేసింది క్రిష్. దానిని పెద్ద స్థాయికి తీసుకెళ్ళాలని రత్నం ప్లాన్ చేశారు. ఇంత పెద్ద బాధ్యతను ఒలింపిక్ టార్చ్ లాగా క్రిష్ నాకు అందించి ముందుకు తీసుకెళ్ళమని చెప్పారు. పవన్ కళ్యాణ్‌ని, రత్నంని మెప్పించడం మామూలు విషయం కాదు. అలాంటిది ఆ ఇద్దరూ మెచ్చారంటే.. ఈ సినిమా థియేటర్లలో ఏ స్థాయి స్పందన సొంతం చేసుకోబోతుందో మీరే ఊహించుకోవచ్చు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 23 2025


డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ ‘కన్నప్ప’ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రమోషనల్ కార్యక్రమాలు ఉవ్వెత్తున కొనసాగుతున్నాయి. టీజర్‌లు, పాటలు సినిమాపై పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇప్పటికే యూఎస్‌లో విష్ణు మంచు స్టార్ట్ చేసిన కన్నప్ప ప్రమోషనల్ టూర్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక కన్నప్ప కథను అందరికీ తెలియాలనే ఉద్దేశంతో కామిక్ బుక్స్ రూపంలోకి విష్ణు మంచు తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే.

కామిక్ సిరీస్‌లోని మొదటి రెండు ఎపిసోడ్‌లకు అఖండ స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడో అధ్యాయాన్ని విడుదల చేశారు. ఈ చివరి ఎపిసోడ్ తిన్నడు భావోద్వేగ, ఆధ్యాత్మిక పరివర్తనను సూచిస్తుంది. అతను ఒకప్పుడు దైవత్వం ఆలోచనను తిరస్కరిస్తాడు.. కానీ చివరికి శివుని భక్తుడిగా మారుతాడు. కన్నప్పగా మారడానికి అతని అద్భుతమైన ప్రయాణాన్ని ఈ మూడో అధ్యాయం వివరిస్తుంది. భక్తి, ప్రేమ, త్యాగం, విధితో నిండిన ఈ కథ అందరినీ ఆకట్టుకుంటుంది.

ఏఐ ద్వారా క్రియేట్ చేసిన ఈ విజువల్స్, వీడియో అందరినీ అబ్బుర పరిచేలా ఉంది. ఇంతకు మించి అనేలా సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని టీం చెబుతోంది. విజువల్ ఎఫెక్ట్స్‌లో జాప్యం వల్లే ఈ మూవీని జూన్ 27కి వ్యూహాత్మకంగా మార్చారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం మే 23 2025 11

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి మోస్ట్ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ #మెగా157 త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది. క్రేజీ కాంబినేషన్ లో వస్తున్న ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది, చాలా కాలం తర్వాత చిరంజీవి కంప్లీట్ హ్యూమరస్ రోల్‌లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్మెంట్స్‌తో కలిసి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అర్చన సమర్పణలో ఈ చిత్రం రూపొందనుంది.

మ్యాసీవ్ ఎంటర్ టైనర్స్‌ని క్రియేట్ చేయడంలో, వినూత్నమైన ప్రమోషన్లను రూపొందించడంలో పేరుపొందిన అనిల్ రావిపూడి మరోసారి తన మార్క్ చూపించారు. సంక్రాంతికి వస్తున్నాం విజయంతో దర్శకుడు #మెగా157 ప్రమోషన్స్ కు తన సిగ్నేచర్ టచ్, ఒరిజినాలిటీని తీసుకువస్తున్నారు. చిరంజీవికి జోడిగా నయనతారను హీరోయిన్ గా పరిచయం చేయడానికి అనిల్ రావిపూడి న్యూ వీడియోను రిలీజ్ చేశారు.

ఈ వీడియోలో నయనతార తన టీంతో తెలుగులో మాట్లాడటం, కారు ప్రయాణంలో చిరంజీవి క్లాసిక్ పాటలు వినడం, స్క్రిప్ట్‌ను చదవడం, చిరు ఐకానిక్ డైలాగ్‌లలో ఒకదాన్ని చెప్పడం ఆకట్టుకుంది. ఫైనల్‌గా, అనిల్ రావిపూడి ఆమెతో కలిసి న్యూస్‌ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. సైరా నరసింహారెడ్డి, గాడ్‌ఫాదర్ తర్వాత చిరంజీవితో నయనతార మూడవసారి కలిసి పనిచేస్తున్న చిత్రం మెగా157. ఈ యూనిక్ ప్రోమోలో ఆమె కనిపించడం రావిపూడి క్రియేటివిటీకి నిదర్శనం. ఈ వీడియో నయనతార పాత్ర యొక్క హిలేరియస్ నేచర్‌ని సూచిస్తుంది. నయనతార కోసం అనిల్ రావిపూడి ఒక అద్భుతమైన పాత్రను రాశారు, ఇది రిఫ్రెషింగ్‌గా, మెమరబుల్‌గా ఉంటుంది. చిరంజీవి, నయనతారల ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ అవుతుంది. అనౌన్స్ మెంట్ నుండి సాంకేతిక బృందాన్ని పరిచయం చేయడం, నయనతారను లీడ్ యాక్ట్రెస్‌గా ప్రకటించడం వరకు జరిగిన ప్రతి ప్రమోషన్ వినూత్నంగా, ఆకట్టుకునేలా సాగుతోంది. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కావడానికి టార్గెట్ గా పెట్టుకున్నారు. దర్శకుడు కొత్త ప్రమోషనల్ వీడియో ద్వారా "సంక్రాంతికి రఫ్ఫాడించేద్దాం"అని చెప్పడంతో మరోసారి కన్ ఫర్మ్ చేశారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం

# చిత్ర





తెలుగమ్మాయి హీరోయిన్‌గా, రచయితగా, నిర్మాతగా మొదటి చిత్రంతోనే మంచి గుర్తింపును సంపాదించడం అంటే మామూలు విషయం కాదు. కానీ అనంతపురం అమ్మాయి సుమయా రెడ్డి మాత్రం 'డియర్ ఉమ' అంటూ మొదటి ప్రాజెక్ట్‌తోనే హీరోయిన్‌గా, కథా రచయితగా, నిర్మాతగా ప్రశంసల్ని అందుకున్నారు. 'డియర్ ఉమ' చిత్రానికి థియేటర్లో ఎంత మంచి రెస్పాన్స్ దక్కిందో అందరికీ తెలిసిందే.

వైద్య వ్యవస్థలోని లోపాల్ని ఎత్తి చూపుతూ తీసిన 'డియర్ ఉమ' సినిమా అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. ఇక హీరోయిన్‌గా తొలి చిత్రంతోనే సుమయా రెడ్డి అందరినీ మెప్పించారు. ఆమెలో మంచి రైటర్ ఉన్నారని ప్రశంసలు దక్కాయి. తాను నమ్మిన కథ కోసం నిర్మాతగా మారి సినిమాను తీసి సక్సెస్ కొట్టిన తెగువను అందరూ మెచ్చుకున్నారు.

సుమయా రెడ్డి తన పుట్టిన రోజు (మే 18) వేడుకల్ని ఫ్యామిలీతో ఘనంగా జరుపుకున్నారు. ప్రస్తుతం ఆమె వరుస ప్రాజెక్టులతో ఆడియెన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. సుమ చిత్రా ఆర్ట్స్ బ్యానర్‌లో కొన్ని చిత్రాలు, హీరోయిన్‌గా మరి కొన్ని ప్రాజెక్టుల్ని ఆమె ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు. త్వరలోనే అన్ని ప్రాజెక్టుల వివరాల్ని ప్రకటించనున్నారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం మే 23 2025




బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెలుతోంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గాడా సమర్పిస్తున్నారు. ఈ సినిమా మే 30న వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. అలాగే మే 20 మంచు మనోజ్ బర్త్ డే. ఈ నేపథ్యంలో మనోజ్ మంచు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**భైరవం జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**
ఒక సినిమా ఈవెంట్ కి వెళ్ళినప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కలిశారు. డైరెక్టర్ విజయ్ నన్ను కలవాలని అనుకుంటున్నారని చెప్పారు. అలా ఫోన్ నెంబర్ ఇవ్వడం జరిగింది. విజయ్  ఈ కథ గురించి చెప్పారు. నాకు చాలా నచ్చింది. ఇమ్మీడియట్ గా ఓకే చేశాను. ఇది చాలా మంచి యాక్షన్ డ్రామా.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**
గజపతి వర్మ లాంటి క్యారెక్టర్ ఇప్పటివరకు నేను చేయలేదు. చాలా ఇంటెన్స్ అండ్ ఫెరోషియస్ క్యారెక్టర్. భైరవం తప్పకుండా నా కెరియర్ లో చాలా ప్రత్యేకంగా నిలుస్తుంది.

**ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో చాలా ఎమోషన్ అయ్యారు కదా?**
తొమ్మిదేళ్లయింది సినిమాలకి దూరమై. కొన్ని కారణాల వల్ల బ్రేక్ తీసుకున్నాను. ఇప్పుడు  మళ్లీ సినిమాతో ప్రేక్షకులు ముందుకు రావడం వెరీ ఎమోషనల్ మూమెంట్.

**ఇందులో మీ ముగ్గురికి స్క్రీన్ టైం ఎలా ఉండబోతుంది ?**
ఇందులో ప్రతి క్యారెక్టర్ కి ఇంపార్టెన్స్ ఉంటుంది. ఎవరి స్క్రీన్ స్పేస్ వారిదే, ప్రతి ఒక్కరూ ఫెంటాస్టిక్ గా పెర్ఫార్మ్ చేశారు. డైరెక్టర్ ప్రతి క్యారెక్టర్ అద్భుతంగా రాశారు. చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి.

సాయి నాకు తమ్ముడు లానే వాడు. రోహిత్ నాకు మంచి ఫ్రెండ్. ఈ సినిమా వలన మీ ముగ్గురు ఎక్కువ టైం స్పెండ్ చేసాము. కాబట్టి మా మధ్య బాండింగ్ మరింత పెరిగింది. నా పర్సనల్ లైఫ్ లో ఎన్ని ప్రాబ్లమ్స్ ఉన్నా షూటింగ్ కి ఇబ్బంది కలగకుండా జెట్ స్పీడ్ లో చేసుకుంటూ వెళ్ళాం. ఇది కూడా రోహిత్ నుంచి ఇన్స్పిరేషన్ గా వచ్చింది. ఇందులో సాంగ్ చేస్తున్న సమయంలో ఆయన కుటుంబంలో ఒక విషాదం చోటుచేసుకుంది. ఆయన ఆ బాధలోనే షూటింగుకి ఎక్కడ ఇబ్బంది కలగకుండా పాటని ఫినిష్ చేశారు. రియల్లీ హాట్సాఫ్. డైరెక్టర్ విజయ్ గారు కూడా మాకు చాలా సపోర్ట్ చేశారు. ఆయన ఒక ఫ్యామిలీ మెంబర్ లా అయిపోయారు.

**నాన్న నుంచి మీరు ఏం నేర్చుకున్నారు?**
నమ్మినోళ్ళి బాగా చూసుకోవడం, పదిమందికి హెల్ప్ చేయడం. ఆయన కష్టపడుతూ పైకి వచ్చారు. ఆయన ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. నిజాయితీగా ఉండడం ఆయన దగ్గరే చూసి నేర్చుకున్నాను.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





## చిరు, అనిల్ సినిమాలో నయనాల సుందరి

చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబో రూపుదిద్దుకోబోతున్న సినిమాలో నయనతార నాయికగా కన్ ఫర్మ్ అయ్యింది. మూవీ ప్రమోషన్స్ కు దూరంగా ఉండే నయనతారతో స్పెషల్ వీడియో తీసి విడుదల చేయడంలో అనిల్ రావిపూడి సక్సెస్ సాధించాడు. నిజానికి, సినిమా రంగంలో అసాధ్యం అనేది ఏదీ ఉండదు. జరగనే జరగదు అనుకునేది ఒక్కోసారి అలా అలా జరిగిపోతుంది. అయితే దేనికైనా టైమ్ రావాలి... అంతే! నయనతారను హీరోయిన్ గా తీసుకోవాలని ఓ దర్శకుడైనా అనుకోగానే... నిర్మాత చెప్పే మొదటి మాట 'ఆమె ప్రమోషన్స్ కు రాదుగా...' అని. అయితే సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి... నయన్ యాటిడ్యూడ్ ను పూర్తిగా మార్చేశాడు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా ఇప్పుడు సెట్స్ పైకి వెళ్ళబోతోంది. ఇందులో నయనతారను హీరోయిన్ గా ఎంపిక చేశారని, భారీ మొత్తాన్ని పారితోషికంగా ఇస్తున్నారని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. అయితే రెమ్యూనరేషన్ ఎంత అనేది బయటకు రాకపోయినా... ఇప్పుడు ఆమె ఈ ప్రాజెక్ట్ లో భాగమైందనేది కన్ ఫర్మ్! ఈ వివరాలను తెలియచేస్తూ... చిత్రబృందం ఓ వీడియోను విడుదల చేసింది.

మే 8వ తేదీ ఉదయం ఫ్లయిట్ లో చెన్నయ్ వెళ్ళిన అనిల్ రావిపూడి... సాయంత్రం ఫ్లయిట్ లో తిరిగి హైదరాబాద్ వచ్చేవాడు. ఈ మధ్యలో నయన్ తో ఓ స్పెషల్ వీడియోను పిక్చరైజ్ చేశాడు. ఇందులో నయనతార తెలుగులో మాట్లాడటమే కాదు... చిరంజీవి సినిమాలో తాను నటిస్తున్నానని, అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారని, 'సంక్రాంతికి రఫ్ఫాడిద్దామ'ని స్వయంగా చెప్పింది. అంతేకాదు... 'ఘరానా మొగుడు'లోని చిరంజీవి మార్క్ స్టైల్ లో ఓ ఫోజు కూడా ఇచ్చింది.

కృష్ణ జింకలను వేటాడిన కేసులో మరోసారి బాలీవుడ్ తారలు చిక్కుల్లో పడ్డారు. బాలీవుడ్ నటీనటులు సైఫ్ అలీఖాన్, టబు, నీలం, సొనాలీ బింద్రేలను నిర్దోషులుగా తేల్చుతూ కింద కోర్టు ఇచ్చిన తీర్పును రాజస్థాన్ ప్రభుత్వం ఇటీవల సవాల్ చేసింది. దీనిపై హైకోర్టును ఆశ్రయించింది. ఈ అభ్యర్థనను విచారణకు స్వీకరించిన ఉన్నతన్యాయస్థానం ఇదే వ్యవహారంలో పెండింగ్‌లో ఉన్న మిగితా పిటిషన్లతో కలిపి దీన్ని విచారిస్తామని తెలిపింది. తదుపరి విచారణను జూలై 28కి వాయిదా వేసింది.

1998 అక్టోబర్ 1న హమ్ సాత్ సాత్ హే షూటింగ్ సమయంలో జోధ్‌పూర్ పరిసర ప్రాంతాల్లో బాలీవుడ్ తారలు కొందరు కృష్ణ జింకలను వేటాడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే దీనిపై బాలీవుడ్ నటులు సల్మాన్ ఖాన్, సైఫ్ అలీఖాన్, టబు, నీలం, సోనాలీ బింద్రేతో పాటు స్థానికుడు దుష్యంత్ సింగ్‌లపై కేసు నమోదు అయ్యింది. అనంతరం విచారణ జరిపిన జోధ్‌పూర్ ట్రయల్ కోర్టు 2018 ఏప్రిల్ 5న నటుడు సల్మాన్ ఖాన్‌ను దోషిగా తేలుస్తూ ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. అదే సమయంలో ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కుంటున్న సైఫ్ అలీఖాన్, టబు, సొనాలీ బింద్రే, దుష్యంత్ సింగ్‌లను తగిన ఆధారాలు లేకపోవడంతో నిర్దోషులుగా విడుదల చేసింది. వీరిని నిర్దోషులుగా విడుదల చేయడంపై రాజస్థాన్ ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. ఈ

# మరోసారి చిక్కుల్లో బాలీవుడ్ స్టార్స్

నేపథ్యంలో ఈ కేసుకు సంబంధించిన విచారణను జూలై 28న రాజస్థాన్ హైకోర్టు.. సల్మాన్ శిక్షపై ఆయన వేసిన అపీల్‌తో పాటు ఇతర నటులపై ప్రభుత్వ అప్పీల్‌ను కూడా విచారించనుంది. దాదాపు 25 సంవత్సరాలుగా న్యాయస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ శిక్షకు సంబంధించిన వ్యవహారం సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. అయితే కృష్ణ జింకల వేటాడిన కేసు అప్పట్లో పెను సంచలనమే. కృష్ణ జింకలు అరుదైన జాతి జంతువులు. భారత దేశ వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం దక్షిత జాతిగా వీటిని గుర్తించారు. వీటి వేట పూర్తిగా చట్ట విరుద్ధమని ఈ చట్టంలో పేర్కొన్నారు. కేసు నమోదు అయి దాదాపు 25 ఏళ్ల ట్రయల్ కోర్టులోనే కొనసాగింది. ఆ తరువాత సల్మాన్ దోషిగా తేల్చుతూ ట్రయల్ కోర్టు శిక్ష విధించగా.. ఆపై సల్మాన్ బెయిల్‌పై విడుదలయ్యారు. అనంతరం ఈ కేసును సల్మాన్ హైకోర్టులో దాఖలు చేయగా.. అక్కడ ఉపశమనం లభించలేదు. దీంతో సల్మాన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.



నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం మే 23 2025




లోక నాయకుడు కమల్ హాసన్ నటన గురించి ఎంత చెప్పుకున్న తక్కువే. కమల్ హాసన్ తన కెరీర్‌లో ఎన్నో విభిన్న పాత్రలను పోషించారు. హీరోగా, విలన్‌గా నటించి

# త్రిషతో లోకనాయకుడి శృతి మించిన రొమాన్స్

తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారాయన. ఈతరం నటుల్లో కమల్ హాసన్ మాదిరిగా విభిన్న పాత్రల్లో నటించే హీరోలు లేరంటే అతిశేయోక్తి కాదు. ఇదే సమయంలో దశావతారం సినిమాలో 10 పాత్రల్లో కనిపించి చరిత్ర సృష్టించారు. నటుడుగా, దర్శకుడుగా, నిర్మాతగా ఇలా విభిన్న పాత్రల్లో కమల్ హాసన్ సేవలు అందించారు. అయితే గత కొంతకాలంగా కమల్ హాసన్ నటించిన సినిమాలు పెద్దగా ఆకట్టుకోవడం లేదు. విక్రమ్ తర్వాత కమల్ నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌లుగా నిలిచాయి. దీంతో ఈసారి ఎలాగైనా హిట్ కొట్టాలనే కసితో ‘థగ్ ఆఫ్ లైఫ్’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాకు మణిరత్నం దర్శకత్వం వహించారు. కమల్‌తో పాటు శింబు కూడా మరో హీరోగా ఈ సినిమాలో నటిస్తున్నారు. త్రిష,అభిరామి హీరోయిన్లుగా నటించారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ప్రేక్షకుల ముందుకొచ్చింది. గ్యాంగ్‌స్టర్ బ్యాగ్రౌండ్‌తో వస్తున్న సినిమాలో యాక్షన్ ఎంతుందో.. రొమాన్స్ కూడా అదే రేంజ్‌లో ఉంది. ముఖ్యంగా కమల్ హీరోయిన్లతో రొమాన్స్ చేసినట్టు ట్రైలర్‌లో చూపించారు. అభిరామితో లిప్ కిస్ సీన్ అయితే ట్రైలర్‌కే హైలెట్‌గా నిలిచింది. అలాగే త్రిషతో సైతం రొమాన్స్ సీన్లు ఉన్నట్టు ట్రైలర్‌ను చూస్తుంటే అర్థం అవుతుంది. ట్రైలర్ బాగున్నప్పటికీ, కమల్ చేసిన రొమాన్స్ గురించే ఎక్కువ చర్చ సాగుతుంది. 70 ఏళ్ల వయస్సులో లిప్‌లాక్ సీన్లు అవసరమా అంటూ నెటిజన్లు కమల్ హాసన్‌ను ప్రశ్నిస్తున్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 23 2025




# ‘రామాయణ’లో కాజల్..?

మైథలాజికల్ ఎపిక్ ‘రామాయణ’లో స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ నటించనున్నట్లు తెలుస్తోంది. ఆమె యశ్ సరసన రోల్ కోసం టీం సంప్రదించగా ఓకే చెప్పినట్లు సమాచారం. ఇండియన్ సినిమా చరిత్రలోనే బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన మైథలాజికల్ ఎపిక్‌గా ‘రామాయణ’ మూవీ తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఇండస్ట్రీతో పాటు మూవీ లవర్స్ అందరి దృష్టి ఈ సినిమాపైనే ఉంది. రెండు పార్టులుగా మూవీ తెరకెక్కుతుండగా.. రాముడి పాత్రలో రణబీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటించనున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కన్నడ స్టార్ యశ్ రావణుడిగా కనిపించనున్నారు. ఇక మరో క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్.. యశ్ సరసన మండోదరి పాత్రలో కనిపించనున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ రోల్ చాలా కీలకమని.. అందుకే అన్ని భాషల్లో సత్తా చాటిన హీరోయిన్‌ను ఎంపిక చేయాలని మేకర్స్ నిర్ణయించారట. ఉత్తరాది, దక్షిణాది నుంచి చాలామంది హీరోయిన్స్‌ను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ కాజల్ మాత్రమే ఆ రోల్‌కు సరిగ్గా సరిపోతుందని భావించినట్లు తెలుస్తోంది. కాజల్ సైతం యశ్ సరసన నటించేందుకు ఓకే చెప్పారనే టాక్ వినిపిస్తోంది. మరి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

రాకింగ్ స్టార్ యశ్ సరసన కాజల్ కనిపించనుందనే న్యూస్‌తో నెట్టింట తెగ చర్చ సాగుతోంది. ఈ జోడీని ఫస్ట్ టైం ఆన్ స్క్రీన్‌పై చూసేందుకు ఫ్యాన్స్ ఆసక్తి కనబరుస్తున్నారు. ఇద్దరి మధ్య ఏజ్ గ్యాప్ గురించి కూడా చర్చిస్తున్నారు నెటిజన్లు. ఇద్దరి మధ్య ఏజ్ గ్యాప్ కూడా తక్కువేనని.. స్క్రీన్‌పై రావణుడి, మండోదరి రోల్స్‌లో పర్‌ఫెక్ట్ జోడీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పలో పార్వతీ దేవిగా కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ ఆకట్టుకుంటోంది. ఇక రీసెంట్‌గా ‘సత్యభామ’ ఫీమేల్ ఓరియెంటెడ్ మూవీలో నటించారు.

### రామాయణ ప్రాజెక్టు గురించి

సక్సెస్ ఫుల్ డైరెక్టర్ నితేశ్ తివారీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ మైథలాజికల్ ఎపిక్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని రెండు పార్టులుగా తెరకెక్కిస్తుండగా.. షూటింగ్ తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. రావణుడిగా యశ్ నటిస్తుండగా.. ఆయన ఇటీవలే షూటింగ్‌లో భాగమయ్యారు. పార్ట్ 1 షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో ‘పార్ట్ 2’ను కూడా ట్రాక్ ఎక్కిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. మూవీలో యశ్ రావణుడిగా చేయడమే కాకుండా.. తన బ్యానర్ అయిన మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్‌తో పాటు మల్హోటా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్‌తో కలిసి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నమిత్ మల్హోత్రా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

‘రామాయణ’ ఫస్ట్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. ‘పార్ట్ 2’ కూడా 2027 దీపావళికి రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. రాముడు, సీత, రావణుడు, మండోదరి రోల్స్ కాకుండా మిగిలిన పాత్రల కోసం పలు పేర్లు వినిపిస్తున్నప్పటికీ ఎవరిని ఫైనల్ చేశారనేది ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. త్వరలోనే అప్‌డేట్స్ వచ్చే ఛాన్స్ ఉంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 23 2025


'జాతీయ జెండా' %ణ్ణా%తో కొత్త స్ట్రాటజీ.. సోషల్ మీడియాలో
చ%దీశీఎఎశ్రీఖఎఅతీఖష్ట్రుఅ% ట్యాగ్స్

అమీర్ ఖాన్ 'సితారే జమీన్ పర్' సోషల్ మీడియాలో బహిష్కరణ విమర్శలు ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో అమీర్ తన సోషల్ మీడియా డీపీని జాతీయ జెండాగా మార్చడం హాట్ టాపిక్ గా మారింది. 'డ్యామేజ్ కంట్రోల్' చేయడానికి ఇదో కొత్త స్ట్రాటజీ అంటూ ట్రోల్ చేస్తున్నారు నెటిజన్లు. 'సితారే జమీన్ పర్' చిత్రాన్ని బహిష్కరించాలని నెట్టింట తీవ్ర విమర్శలు వెలువెతుతున్న వేళ.. అమీర్ ఖాన్ తన ఎక్స్, ఫేస్ బుక్ డిస్‌ప్లే పిక్చర్‌ను జాతీయ జెండాగా మార్చారు. ఇది కాస్త మళ్ళీ విమర్శలకు దారితీసింది. ఇంతకముందు డీపీగా వారి సంస్థ లోగో 'ఎ' ఉండగా.. ఇప్పుడు భారతీయ జెండాను ఉంచారు. దీంతో 'డ్యామేజ్ కంట్రోల్' చేసేందుకు ఇదో కొత్త స్ట్రాటజీ అంటూ అమీర్ ఖాన్ ని ట్రోల్ చేస్తున్నారు నెటిజన్లు. 'ఆపరేషన్ సింధూర్ పై లేట్‌గా స్పందించడమే కాకుండా, ఇప్పుడు దేశభక్తి చూపిస్తున్నట్లు డ్రామా చేస్తున్నారేమో!" అని అంటున్నారు. సినిమా బహిష్కరణను ఎదుర్కుంటున్న వేళ డీపీని జాతీయ జెండాగా మార్చడం కేవలం సినిమా ప్రచారంలో భాగమేనని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

# అమీర్ ఖాన్ షోషల్ ఫైట్

అయితే, పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' పేరుతో పిఓకెలోని 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఈ చర్యపై దేశం మొత్తం హర్షం వ్యక్తం చేసింది. కానీ, కొంతమంది బాలీవుడ్ సెలెబ్రెటీలు మాత్రం మౌనంగా ఉండిపోయారు. ఇందులో అమీర్ ఖాన్ కూడా ఉన్నారు. ఇప్పుడు తన సినిమా విడుదల కానున్న సమయంలో ఓ ఇంటర్వ్యూలో 'ఆపరేషన్ సిందూర్' గురించి మాట్లాడడం చూసి నెటిజన్లు ఆగ్రహించారు. ఆమిర్ ఖాన్ రాబోయే చిత్రాన్ని బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ పై ఆలస్యంగా స్పందించడంతో పాటు టర్కీ పర్యటనలో అమీర్ ఖాన్ పాత వీడియో మరో సారి వైరల్ కావడం కూడా సినిమా విమర్శలను ఎదుర్కోవడానికి కారణమని తెలుస్తోంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 23 2025










నేటి దినపత్రిక

# సూర్య చిత్ర

www.suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

